నవభూమి
జిల్లా అనుబంధం
07 జనవరి,2025 మంగళవారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in

### అర్జీలు పరిశీలించి రీఓపెన్ లేకుండా జిల్లాను

# ముందంజులో ఉంచాలి



**.అమలాపురం .జనవరి 6(.. నవ భూమి (ప్రతినిధి)** మీకోసం అర్జీలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి అర్జీదారుని సంతృప్తి కర స్థాయిని మెరుగు పరిచి రీ ఓపెన్ ఆస్కారం లేకుండా జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆమె 22 మండలాల అధికారులతో8 వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమ స్యల పరిష్కార వేదిక పనితీరు, రెవెన్యూ సదస్సుల ఫిర్యాదుల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శాఖ బృంద స్ఫూర్తితో జిల్లా స్థాయి నుండి సచివాలయ స్థాయి వరకు అర్జీల విచారణ ఫోటోలు అప్లోడింగ్ ప్రతిరోజు తమ లాగిన్ కు వచ్చిన దరఖాస్తులు తమ శాఖ పరిధిలోనివా కాదా విశ్లేషణ చేయాలని, తమ శాఖకు పరిధిలోనిదైతే క్షేత్రస్థాయి విచారణను గడువులోగా పూర్తి చేసి ఎండార్స్మెంట్స్ తో నాణ్యతతో క్లోజ్ చేయాలని ఆదేశించారు. మంత్రులు నుండి వచ్చే గ్రీవెన్స్ కు ప్రాధాన్యత నివ్వాలని అటువంటి సమస్యలను జిల్లా స్థాయి అధికారి స్వయంగా నాణ్యతతో క్లోజ్ చేయాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై గత డిసెంబర్ నెలలో ఆడిట్ నిర్వహించడం జరిగిందని గడువు దాటిన అర్జీలు లేకుండా నోడల్ అధికారులు సమన్వయంతో కృషి చేయా లని అన్ని పారామీటర్లను విశ్లేషించి అర్జీదారుడు సంతృప్తి చెందేస్థాయిలో మాత్రమే పరిష్కార సరళి ఉండాలని ఏపీ సేవా సర్వీసెస్ పిజిఆ ర్ఎస్ సర్వీసెస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దరఖాస్తుల నమోదులో అర్జీదారుల సెల్ నెంబర్లు పారామీటర్ల రిమార్కులు స్పష్టంగా నమోదు చేయా లని జిల్లాస్థాయి అధికారులకు పీజీఆర్ఎస్ అమలు తీరులో సందేహాలు ఉన్నట్లయితే జిల్లా నోడల్ అధికారి వారిని సంప్ర దించి నివృత్తి చేసుకోవాలన్నారు రెవెన్యూ సదస్సుల నిర్వహణలో తాసిల్దార్లు పూర్తిస్థాయిలో హాజరు కావాలని ఇప్పటివరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల పనితీరు పట్ల ఆశించిన స్థాయిలో సంతృప్తి లేదని పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు ఎంపీడీ వోలు ఈ కేవైసీ, మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్ ఇన్ హౌస్ హెూల్డ్ ప్రక్రియలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాల న్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రత్యేక చొరవతో విద్యార్థినీ విద్యార్థుల కొరకు కోనసీమ క్రీడోత్సవాలు ఆటలతో ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈనెల 7, 8, 9 తేదీలలో మండల స్థాయిలో ఈ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఎంపీ డీవోలు ఎంఈఓలు సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు ఈ క్రీడల నిర్వహణలో కీలక భూమిక పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శివ శంకర్ ప్రసాద్ .డ్రామా పీడీ మధుసూదన్ ఐ సి డి ఎస్ పి డి ఝాన్సీరాణి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దుర్గారావు దొర. కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వరరావు .డి ఎల్ డి వో మరియు జిల్లా పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి ఎస్ త్రినాథరావు, ఎస్ డి సి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**బాపట్ల – నవభూమి:** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చి అర్జీల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో ఉద్యోగుల కుటుంబాల సభ్యులు హౌస్ హెూల్డ్ డేటాలో 1888 మంది నమోదు కాలేదన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ, పోలీస్ శాఖ, ప్రజాఆరోగ్యశాఖ లో 1200 మందిసభ్యులు హౌస్ హెూల్డ్ డేటాలో నమోదు కాలేదన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఉద్యోగుల కుటుంబాల సభ్యుల వివరాలను హౌస్ హెూల్డ్ సర్వేలో డేటాలో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను సంక్రాంత్రి నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 46 కోట్ల రూపాయల పనులు మాత్రమే జరిగాయని పనులు వేగవంతం చేసి సంక్రాంత్రి నాటికి పూర్తి చేయాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనుల ప ్ ు ం ో గ ్ తి ని ప రి శీ లిం చా ల న్నా రు. జిల్లాలో పెన్షన్లు పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మోమోటోలు, ప్రశంసా పత్రాలతోపాటు నగదు పురస్కారం కూడా జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం బాపట్ల కు చెందిన 16 మంది బృందం బధిరులు నెల్లూరులో క్రికెట్ పోటీలు విజేతలు కప్ గెలుసుకున్న%శీ%దుకు వారిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విల్లేమ్స్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డ్వామా ప్రాజెక్ట్ పద్మాజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక

# దృష్టి సారించండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు



**నెల్లూరు,జనవరి 6,(నవభూమి):**:ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్,డిఆర్వో ఉదయభాస్కర్రావు,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి,జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 247 అర్జీలను ప్రజలు అందజేశారు.వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 138, మున్సిపల్శాఖకు సంబంధించి 21,సర్వేకు 17, పంచాయతీరాజ్శాఖకు 14,సివిల్ సప్లయిస్కు విభాగానికి సంబంధించి 8 అర్జీలు అందాయి.ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ, హౌసింగ్ పీడీలు నాగరాజ కుమారి,వేణుగోపాల్, ఎస్సి,బిసి,ఎస్టి వెల్ఫేర్ అధికారులు శోభారాణి,వెంకట లక్ష్మమ్మ,పరిమళ,డిటిసి చందర్, డిఇఓ బాలాజీ రావు,పిడి డ్వామా గంగా భవాని, డీఎంహెచ్వో సుజాత,డి సి ఓ గుర్రప్ప,పలువురు జిల్లా అధికారులు,పలు శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక



## ఆపదలో అభయహస్తం

### ఏలూరు యూత్ బ్లడ్ డ్రోనర్స్ వైఎస్ఆర్సిపి జె సి ఎస్ నేత వై ఎన్ వి శివరావు సేవలు





**దెందులూరు . జనవరి 6 నవభూమి** అన్ని దానాల్లోకెల్లా రక్త దానం మిన్న అనే సూక్తిని వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో 2019లో ఆపదలో ఉన్నవారికి రక్తదానం అందించేందుకు ఏలూరు యూత్ బ్లడ్ డోనర్స్ గ్రూపును వైఎస్ఆర్సిపి నేత వై ఎన్ వి శివరావ్ ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రమైన ఏలూరు తో పాటు సమీప గ్రామ శివారు ప్రాంతాలు అవసరమైన వారికి సకాలంలో రక్తదానాన్ని అందిస్తున్నారు. ఇప్పటివరకు 16 మేగా బ్లడ్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఈ బ్లడ్ క్యాంపు ల ద్వారా 856 మందికి ఇప్పటివరకు ప్రాణదానాన్ని చేశారు. శివరాం అందిస్తున్న రక్తదాన సేవలను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం అవార్డును అందించి సత్కరించింది. వైఎస్ఆర్సిపి నేత బ్లడ్ డోనర్స్ గ్రూపు సృష్టికర్త ఆపదలో ఉన్నవారికి ఉత్తర దృష్టికి వచ్చిన వెంటనే అవసరమైన రక్తాన్ని అందిస్తానని తన నెంబరు ప్రభుత్వ వైద్యశాల తో పాటు అనేక ప్రాంతాల్లో ఉందన్నారు యువత రక్తదానం చేస్తే శరీరంలో బలం పోతుంది బలహీనత ఏర్పడుతుంది అన్న భావనను విడనాడాలన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన జిల్లా ఉపాధ్యక్షులు యస్కె గిరి

**హొళగుంద. జనవరి06 (నవభూమి)** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుసినే విరుపక్షిని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి ఘనంగా సన్మానించారు. యస్ కె గిరి మాట్లాడుతూ ఒక్క సామాన్య కార్యకర్తకు జిల్లా ఉపాధ్యక్షులు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి వారి సోదరుడు బుసినే వెంకటేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించడం జరిగింది. చివరగా ఎమ్మెల్యే బుసినే విరుపక్షి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడినా ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ పదవులు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు జడ్పీటీసీ లు,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎంపీటీసీలు, సర్పంచు లు, ఎమ్మెల్యే అభిమానులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





### పకడ్బందీగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

- అర్జీలన్నీ నాణ్యతగా ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించాలి
- రాబోయేరోజులలో ఎక్కువ సమస్యలున్న మండల కేంద్రాలలో కూడా
- పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- శింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించి
- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్






**అనంతపురం జనవరి 06 : నవభూమి** శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆర్డీఓ కేశవనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 510 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నామని, పిజిఆర్ఎస్ ను జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా నిర్వహించడం జరుగుతోందన్నారు. రాబోయే రోజులలో ఎక్కువ సమస్యలున్న మండల కేంద్రాలలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం ఆ నియోజకవర్గ కేంద్రంలో ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరిస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతివారం సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలకు ర్యాంకింగ్స్ ఇస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా రెండు మూడు అంశాలలో తప్ప మిగిలిన అన్ని అంశాలలో రాష్ట్రస్థాయిలో మూడు నుంచి ఆరవ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు. శింగనమల నియోజకవర్గంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా అర్జీలను అందజేసేందుకు వచ్చే అర్జీదారులతో అధికారులు మాట్లాడే తీరు బాగుండాలని, వారితో చక్కగా మాట్లాడి సమస్య తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. అర్జీలలో ఒకే ఫోన్ నెంబర్ తో ఎక్కువ అర్జీలు మళ్లీ వస్తున్నాయని గుర్తించడం జరిగిందని, అర్జీలను బాగా లోతుగా పరిశీలన చేయాలని, వాటికి నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎవరైనా తప్పు చేస్తే, ఫిర్యాదులు వస్తే వారిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, పారదర్శమైన పరిపాలనలో మనం ఉన్నామని, అధికారులంతా పరిపూర్ణంగా పనిచేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని, రెవెన్యూ సదస్సులలో పరిష్కారం చేసిన అర్జీలను మళ్లీ పరిశీలిస్తున్నామని, వాటిని నాణ్యతగా పరిష్కరించాలన్నారు. సర్వే సెటిల్మెంట్ శాఖ పరిధిలో గ్రామ, మండల సర్వేయర్లు సక్రమంగా పనిచేయాలని, వారు సక్రమంగా పనిచేస్తే సరిహద్దు సమస్యలు ఉండవన్నారు. గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, క్షేత్రస్థాయి అధికారులు కష్టపడి పని చేయాలని డిపిఓని ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, హౌసింగ్ సమస్యలకు పరిష్కారం చూపించాలని, పల్లె పండుగ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు కావాలని రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ సేవను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీలన్నీ ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించాలని, అర్జీలు విత్ ఇన్ ఎస్ఎల్ఎ లోపు పరిష్కరించాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబ సభ్యులను ఆర్థిక సహాయం అందించడంతో పాటు మానవతా దృక్పథంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించాలని వారిని అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. అధికారులంతా అర్జీదారులతో బాధ్యతగా మాట్లాడాలని, నిజాయతీ కలిగిన అర్జీలకు నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జడ్పి సిఈఓ ఆర్. రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిసిఓ అరుణకుమారి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, హెచ్.ఎల్.సి. ఎస్ఈ రాజశేఖర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వేంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్ లు పుణ్యవతి, బ్రహ్మయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## శింగనమల క్రాస్ వద్ద ప్రజా రవాణా ఆగేలా చర్యలు



**అనంతపురం, జనవరి 06 నవభూమి** ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శింగనమల క్రాస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేసే విషయమై సోమవారం స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. తదితరులు శింగనమల క్రాస్ ను పరిశీలించారు. ఇందులోభాగంగా ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులు ఎలా చేపడుతున్నారు, సమస్య ఏమిటి తదితర వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శింగనమల క్రాస్ వద్ద ప్రజా రవాణా ఆగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు. ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారిలో శింగనమల క్రాస్ వద్ద కేవలం ప్రజా రవాణా (ఓన్లీ ఫర్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్) కోసం అనే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు విషయమై ఉన్న అవకాశాలను ఉన్నతాధికారులతో మాట్లాడడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ శింగనమల క్రాస్ వద్ద ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారిని పిల్లలు, పెద్దలు దాటాలంటే ఇబ్బందులు పడతారన్నారు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## అనాధలకు ఆపన్నహస్తం

**హొళగుంద. జనవరి06 (నవభూమి)** గత మూడు సంవత్సరాలుగా అనాధ, వృద్ధ మహిళలకు, అంద వికలాంగుని కి ఆపన్నహస్తంగా స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్ నిలిచింది. స్థానిక మండలంలో అనాధ, వృద్ధ, ఒంటరి మహిళల గా ఉన్న వారికి నిత్యావసర సరుకులు బియ్యము, కంది బ్యాళ్ళు, వంట నూనె, చక్కెర, టీ పౌడర్, సబ్బులు సోమవారం అందజేశారు. ఈ సేవ నిరంతర సేవగా కొనసాగిస్తామని అన్నారు. ఈ సేవలో మరికొంతమంది అనాధ వృద్ధ ఒంటరి మహిళలను గుర్తించి నిత్యావసర సరుకులు అందజేసేందుకు కృషి చేస్తామని స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. విరు చేస్తున్న సేవలకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.





### కరవు బృందం జిల్లాలో పరిస్థితుల గురించి

# నిశితంగా పరిశీలించాలి

- రైతులకు జిల్లాలో జరిగిన పంట నష్టం గురించి అధికారులు స్పష్టంగా తెలియజేయాలి
- వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయాలు వదిలి రైతుల పొలాల్లో చూడాలన్న సునీత
- కరవు బృందం పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- వేరుశనగ, కంది పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**అనంతపురం జనవరి 06 నవభూమి** మంగళవారం నుంచి శ్రీ సత్య సాయి జిల్లాలో కరవు బృందం ప్రకటించనున్న నేపథ్యంలో రైతులు జిల్లాలో వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. కనగానపల్లి మండలం, ముత్తవకుంట్ల పంచాయతీ తల్లిమడుగుల గ్రామ సమీపంలో హంద్రీ – నీవా సాగునీటి ప్రధాన కాలువ పరిధిలో వందల ఎకరాలలో సాగుచేసిన వేరుశెనగ పంటను ఆమె పరిశీలించారు. రైతులు రామాంజనేయులు, తోగుంట సుబ్బయ్య, హరిజన సూర్యనారాయణ, నేసే సరస్వతి అనే రైతుల పొలాలలో వేరుశెనగ పంటను పరిశీలించి పంటల వ్యాధుల విషయం గురించి ఆరా తీశారు. పంట పైకి బాగా పచ్చగా కనిపించినప్పటికీ లోపల వేరుశెనగ కాయలు లేకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకు ఎలాంటి పరిస్థితి ఉందన్నది వ్యవసాయ శాఖ అధికారులనడిగి పరిటాల సునీత ఆరా తీశారు. చలి ప్రభావం ఎక్కువగా ఉండటం నేపథ్యంలో... పంటలపై తీవ్ర ప్రభావం పడుతోందని అభిప్రాయపడ్డారు. మరోవైపు కంది పంటకు మచ్చ తెగుళ్లు వ్యాపించి దిగుబడిపై ప్రభావం చూపుతోందని రైతులు అన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు సాగు చేస్తున్నారని.. ఇలాంటి సమయంలో.. దిగుబడి లేకపోవడం.. అలాగే తెగుళ్ల వ్యాపించి రైతులు నష్టపోకూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కార్యాలయాలు వదిలి పంట పొలాలను పరిశీలించాలని.. అక్కడి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. వేరుశనగ పంట పైకి పచ్చగా ఉన్నప్పటికీ లోపల వేళ్లలో వేరుశెనగ కాయలు ఉత్పత్తి కావడం లేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు తగిన సూచనలు చేయలేదన్నారు. చలికాలంలో పంటలకు తగిన మందులు పిచికారి చేసినప్పటికీ మంచు ప్రభావం కారణంగా అది పనిచేయకపోవచ్చని.. ఇలాంటి పరిస్థితుల్లో





అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. రైతులు ఎక్కడ నష్టపోవడానికి వీలులేదని వారు ఇప్పటికే అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోవైపు ఈ ఏడాది కరవు పరిస్థితుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని.. ప్రస్తుతం కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలో జరిగిన నష్టం గురించి కేంద్ర బృందానికి సరిగా వివరాలను అందించాలని ఇటు అధికారులకు రైతులకు సూచించారు. జిల్లాలో నష్టపోయిన ప్రతి ఎకరానికి తగిన పరిహారం అందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. రైతులు అధికారులు అందుకు సంబంధించిన సరైన నివేదికను కేంద్ర కరువు బృందం ముందు ఉంచాలన్నారు..

### చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో ఉన్న లాకర్లను అందరూ

# సద్వినియోగం చేసుకోండి

- ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ను అందరూ సద్వినియోగం చేసుకోండి
- అన్ని బ్యాంకులు కెల్లా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులోనే అత్యధిక వడ్డీ
- చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ టి నాగార్జున వెల్లడి
- అన్ని బ్యాంకులు కన్నా సీనియర్ సిటిజన్ లకు పిక్స్ డిపాజిట్లపై
- చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ లో 8.6 అధిక వడ్డీ

**దెందులూరు . జనవరి 6 నవభూమి** ప్రభుత్వ రంగ బ్యాంకు అయినా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు దెందులూరు లో ఉన్న బ్యాంకు లాకర్ ను అవసరమైన వారు నిన్న తర్వాత రుసుము చెల్లించి సద్వినియోగం చేసుకోవచ్చని. మా ఖాతాదారులకు సీనియర్ సిటిజన్ కు 8.6 అత్యధిక వడ్డీని ఫిక్స్ డిపాజిట్లు పై అందిస్తున్నామని దీంతోపాటు సంవత్సరం కాలపరిమితికి కేవలం రూ 500 రూపాయలకే ప్రమాద భీమా 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాలు సైతం అందిస్తున్నామని దెందులూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తోళ్లమడుగు నాగార్జున. చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్ అకౌంటెంట్ ఉప్పలపాటి రామకృష్ణ అన్నారు. సోమవారం దెందులూరు లోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అతి తక్కువ రేట్లకి ఇంటి రుణాలు, విద్య రుణాలు, ఉద్యోగస్తులు రుణాలు, ప్రాజెక్టు రుణాలు, ఫైనాన్స్, ఆస్తి పై రుణాలు, వ్యవసాయ భూములకు రుణాలను అందించడం జరుగుతుందని రైతులు బ్యాంకు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని దెందులూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ టి. నాగార్జున కోరారు. దీంతోపాటు సంవత్సర కాల పరిమితిలో వెయ్యి



రూపాయలు చెల్లించి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుంటే ప్రమాదం జరిగి మృతి చెందితే 20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని ఖాతాదారులు మా యొక్క బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. వాటితోపాటు అతి తక్కువ రుసుముకే బ్యాంకు లాకర్ సదుపాయాన్ని అందిస్తున్నామని బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ నాగార్జున వెల్లడించారు

# వాల్మీకి విగ్రహానికి స్టీల్ గ్రిల్ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం

### ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



**హొళగుంద. జనవరి06 (నవభూమి)** హొళగుంద మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహని గతంలో ఏర్పాటు చేశారు. వాల్మీకి విగ్రహానికి చుట్టూ స్టీల్ గ్రిల్ ఏర్పాటు చేయడానికి ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి రూ. 50 వేలు నగదును గజ్జహళ్లి గ్రామ వాల్మీకి సంఘం నాయకులు దస్తగిరి, రమేష్, శివమూర్తి, ముకయ్య, హుసేని,కరిలింగలకు సోమవారం విరాళంగా అందజేశారు. తదనంతరం వాల్మీకి సంఘ నాయకులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అటవీశాఖ అధికారి శ్రీశుభమ్.




**దెందులూరు,జనవరి, 6:** ఏలూరు జిల్లాకు జిల్లా అటవీశాఖ అధికారిగా శ్రీశుభమ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి శ్రీశుభమ్ కు అభినందనలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సబ్ డివిజన్ నుండి బదిలీపై ఏలూరు జిల్లా అటవీశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలు అనుగుణ గా పూర్తిస్థాయిలో బాధ్యతగా నీతి నిజాయితీలతో విధులు నిర్వహిస్తానని అన్నారు

# కేజీబీవీ అభివృద్ధికి యాజమాన్య కమిటీ కృషి చేయాలి

### కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ

**ఎమ్మిగనూరు, జనవరి 6 (నవభూమి):** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అభివృద్ధికై యాజమాన్య కమిటీ సభ్యులు కృషి చేయాలని నందవరం కేజీబివి స్కూల్ ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండల పరిధిలో సోమవారం స్కూల్ నందు ఆమె కేజీబీవీ యజమాని కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్కూలు అభివృద్ధిలో యాజమాన్య కమిటీ సభ్యుల పాత్ర కీలకం అన్నారు. విద్యా కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు,కమిటీ సభ్యులు పాఠశాలను సందర్శించి భోజనాన్ని,పరిసర ప్రాంతాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. గ్రామంలో విద్యార్థినిల తల్లిదండ్రులు వలసలు వెళితే విద్యార్థినీలను తీసుకువెళ్లకుండా స్కూల్లోనే చదువుకునేలా చూడాలని చెప్పారు. విద్యార్థినీలను ఎక్కువ రోజులు ఇల్లు దగ్గర ఉండకుండా వాళ్లను స్కూలుకు వచ్చేలా అవగాహన కల్పించి హాజరు శాతాన్ని పెంచేల యాజమాన్య కమిటీ బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఆమె కమిటీ సభ్యులకు యాజమాన్య కమిటీ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నాగవేణి, ఛైర్మెన్ భీమన్న,వైస్ చైర్మన్ సునీత,సభ్యులు లింగప్ప,నరసమ్మ,తదితర సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లాలో,రాష్ట్రంలో హెచ్ఎంపివి కేసులు లేవు

◆ వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదు ◆ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి.దేవి



**అనంతపురం జనవరి 06 నవభూమి** చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్ హెచ్ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్) కి సంబంధించిన కేసులు జిల్లాలోను ,రాష్ట్రంలో ఎక్కడా లేవని జిల్లా వైద్య మరియు ఆరోగ్యఅధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా వుంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని ఆమె వివరించారు. పాత్రలపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తరువాత అదే చేతితో నోరు, ముక్కు, కళ్లను తాకటం ద్వారా మన శరీరంలోకి ఈ వైరస్ వ్యాపిస్తుందని నిపుణులు నిర్ధారించినట్లు ఆమె పేర్కొన్నారు. వైరస్ సోకిన తరువాత వ్యాధి లక్షణాలు 3 నుండి 10 రోజులలోగా బయటపడతాయన్నారు. హెచ్ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు వుంటాయన్నారు. దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కన్పిస్తాయని ఆమె తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిలో ఈ వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. 20 సెకన్లపాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కుని చేతిరుమాలుతో అడ్డు పెట్టుకోవాలన్నారు. రద్దీగా వుండే ప్రదేశాలకు దూరంగా వుండటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచుకోకుండా వుండటం వంటి చర్యలతో పాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలని, తగినంత నిద్ర పోవాలని సూచించారు. వైరస్ లక్షణాలు కన్పించిన వారు క్వారంటైన్ లో వుండటం మంచిదని ఆమె తెలిపారు. వైరస్ సోకిన వ్యక్తులు లేదా లక్షణాలు కన్పిస్తున్న వ్యక్తులు ఇతరులతో కరచాలనం చేయరాదని, ఉపయోగించిన టవల్స్, రుమాళ్ల వంటి వాటిని మళ్లీ వాడరాదని, చేతులతో తరచు కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మివేయరాదని సూచించారు. అదే విధంగా వైరస్ లక్షణాలున్న వ్యక్తులకు సమీపంగా ఇతరులు వుండకూడదన్నారు. వైరస్ సోకినట్లు అనుమానం వున్న వారు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, ఎటువంటి సొంత వైద్య చేసుకోకూడదని ఆమె సూచించారు. ఇప్పటి వరకూ హెచ్ఎంపివికి నిర్దిష్టమైన యాంటీ వైరల్ చికిత్స అనేది లేదన్నారు. వ్యాక్సిన్లు కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం నొప్పి నివారణ మందులు, ఆక్సిజన్ తెరపీ వంటివి ఇవ్వటం జరుగుతోందన్నారు. వైరస్ తీవ్రతకు ఎక్కువగా గురయ్యే చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రులలో తగిన చికిత్స అందిస్తారని ఆమె తెలిపారు. ప్రస్తుతం వైరస్ వ్యాప్తి తక్కువ స్థాయిలోనే వుందని,ఇప్పటి వరకు ఏపీలో ఎక్కడా కేసులు నమోదు కాలేదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన నిర్ణయాలుతీసుకుంటున్నాయని డాక్టర్ ఏ బి దేవి వివరించారు.

# రుచికరమైన బిరియాని తినాలనుకుంటున్నారా..

- ◆ హోటల్ దావత్ ను ప్రారంభించిన టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి
- ◆ హోటల్ దావత్ లో చికెన్,మటన్ దమ్ బిరియాని అందుబాటులో ఉన్నాయి
- ◆ హోటల్ దావత్ లో దమ్ బిరియాని సరసమైన ధర.. నాణ్యమైన క్వాలిటీ
- ◆ హోటల్ దావత్ ను ప్రజలందరూ ఆదరించాలి
- ◆ హోటల్ దావత్ అధినేతలు షేక్ నాసిర్,షేక్ నాజర్
- ◆ అయితే హోటల్ దావత్ దమ్ బిరియానికి విచ్చేయండి
- ◆ అట్టహాసంగా హోటల్ దావత్ దమ్ బిరియాని ప్రారంభం








**నెల్లూరు,జనవరి 6,(నవభూమి):**:నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఆర్టీవో కార్యాలయం దగ్గర నూతన హోటల్ దావత్ దమ్ బిరియానిని ప్రారంభించామని.. హోటల్ దావత్ లో కస్టమర్లు రుచులు నచ్చే విధంగా నాణ్యమైన క్వాలిటీతో సరసరమైన ధరలకే మటన్,చికెన్ దమ్ బిరియానిలు అందిస్తున్నామని.. నగర ప్రజలందరూ హోటల్ దావత్ దమ్ బిరియాని సందర్భించి ఆదరించాలని హోటల్ దావత్ అధినేతలు షేక్ నాసిర్,షేక్ నాజర్ కోరారు. నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్ లో ఆర్టీవో కార్యాలయం దగ్గర నూతన హోటల్ దావత్ దమ్ బిరియాని ప్రారంభానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,పలువురు కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని.. హోటల్ దావత్ అధినేతలు షేక్ నాసిర్,షేక్ నాజర్,షేక్ సబ్జాన్, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా హోటల్ దావత్ దమ్ బిరియానిని ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ దావత్ అధినేత షేక్ నాజర్ మాట్లాడుతూ హోటల్ దావత్ దమ్ బిరియాని ప్రారంభానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి,పలు కార్పొరేటర్లకు, బంధుమిత్రులకు పేరుపేరునా




ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హోటల్ దావత్ లో వంటకాల తయారీలో అనుభవమున్నలైన మాస్టర్లచే నాణ్యమైన క్వాలిటీతో చికెన్,మటన్ దమ్ బిరియానీలు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా పాయ,దోస,పరోటాలు అందుబాటులో ఉన్నాయన్నారు. హోటల్ దావత్ ప్రారంభం సందర్భంగా చికెన్ పాట్ బిరియాని, మటన్ పాట్ బిరియాని,చికెన్ బాక్స్ బిరియాని,మటన్ బాక్స్ బిరియానిలు కొనుగోలు చేసిన కస్టమర్లకు ఉచితంగా చికెన్ రోస్ట్ అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా హోటల్ దావత్ కు విచ్చేసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బషీర్ అహ్మద్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన :ఎమ్మెల్యే బీవీ

### కూటమి ప్రభుత్వం వచ్చాక 19 ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చాం

### ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి



**ఎమ్మిగనూరు, జనవరి 06 (నవభూమి):** నూతన బస్సులను సోమవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో రెండు బస్సులను ప్రారంభించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు గత ప్రభుత్వంలో ఆర్టీసీ డిపోకు ఒక బస్సు కాదు ఒక టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా 6 నెలలలో నాలుగు సార్లు 19 కొత్త ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో 2 కొత్త బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా కూటమి ప్రభుత్వం త్వరలోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి రహదారిలో బస్సులను తిరుగుతాయని స్పష్టం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, టీడీపీ నాయకులు, బందే నవాజ్, వార్డ్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలాయి గూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు 4 నుండి ప్రారంభం

### గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలకు ముహూర్తం పిక్స్

**దెందులూరు జనవరి 6 నవభూమి** జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా గ్రామ దేవతగా పేరు పొందుతూ రాష్ట్రస్థాయిలో సుప్రసిద్ధ గాంచిన ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలోని గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించేందుకు వేద పండితులచే సమూహార్తాన్ని ఫిబ్రవరి 4వ తేదీన నిర్ణయించడం జరిగిందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామములో వెలసిన శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి 68వ వార్షికోత్సవ సందర్భంగా ఈ సోమవారం గాలాయగూడెం ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులచే ఉత్సవ కార్యక్రమాల ఏర్పాట్లను ప్రారంభించడం జరిగినది శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి ఉత్సవములు ది 04-02-2025నుండి 12-02-2025 వరకు జరుగుతాయి 13-02-2025 తేదీని వేలాదిమందికి మహా అన్న సమాధాన కార్యక్రమం కలదు అని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు. భక్తులు ఎంతమంది వచ్చినా ఇబ్బంది లేకుండా ఇప్పటికే పూర్వ స్టేజిని పురం నిర్మాణం చేస్తూ ఉన్నారు.



### గ్రంథాలయ వాటర్ ట్యాంక్ సంపు నిర్మాణాలకు

# ఎమ్మెల్యే ఆనందరావు శంకుస్థాపన









**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్త మండలం గొల్లవిల్లి జిల్లా పరిషత్ పాఠశాల గ్రంథాలయ నిర్మాణానికి మరియు ఉప్పలగుప్తం కామరాజుపేట 27 లక్షలులతో వాటర్ ట్యాంక్ సంపు సోమవారం అమలాపురం అయిత బత్తుల ఆనందరావు శంకుస్థాపన చేసి అభివృద్ధికి కట్టుబడి కుటమి ప్రభుత్వం ఉన్నామని మారుమూల గ్రామాలు తాగునీరు ఇబ్బందు పడకూడదని అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు త్వరలో అభివృద్ధి అన్ని పంచాయతి లు శ్రీకారం చుడుతున్నామని తెలియజేయడం జరిగింది అనంతరం ఇటీవల అయినాపురం ఏటు కొట్టు కెనాల్ గోదావరి పడి మృతి చెందిన ధోనిపాటి అభి చిత్రపటానికి నివాళి అర్పించి తండ్రి రామారావు ని అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే ఆనందరావు హామీ ఇచ్చారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగిన వెంకట ముసలయ్య, అంబేద్కర్ కోనసీమ రైస్ మిల్ అసోసియేషన్ దేశం శెట్టి లక్ష్మీనారాయణ,సర్పంచ్ జొన్నాడ దుర్గ చిన్ని ,ప్రధానో పాధ్యాయురాలు లంక రాణి, విద్యా కమిటీ చైర్మన్ వాల సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు నల్ల సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల యేసు, గుత్తల సుభాష్ చంద్రబోస్ తదుపరి కామరాజ్ పేట వాటర్ ట్యాంక్ సంపు శంకుస్థాపన కార్యక్రమంలో సర్పంచ్ కడిమి చిన్నవ రాజు, ఎంపీటీసీ సభ్యురాలు తాళ్ల లలిత,నీటి సంఘం అధ్యక్షులు మోటూరి రవిశంకర్, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు చిక్కం పెద్దబ్బులు, జనసేన ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, చిక్కం ఉమేష్, రవణం మధు పంచాయతీ సెక్రెటరీ తిక్కిరెడ్డి రామకృష్ణ,చిక్కం సూర్య మోహన్ , కోడి శివ, సలాది తాతారావు,విద్య కమిటీ జనిపల్లి ప్రవీణ్ ,మధుర ప్రతాప్, సలాది శ్రీనివాసరావు,వంగలపూడి నరసింహమూర్తి, తాళ్ల శ్రీనివాసరావు, తాళ్ల నాగరాజు, పులిదిండి మధుబాబు, తాళ్ల అఖిల్, పి.వినోద్ తదితరులు పాల్గొన్నారు

### విశ్రాంతి పెన్షనర్లకు ఇచ్చిన హామీలను

# ఎన్డీఏ ప్రభుత్వం నెరవేర్చాలి

- ◆ ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ
- ◆ ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్‌లకు ఆత్మీయ సన్మానం

**నెల్లూరు,జనవరి 6,(నవభూమి)::** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రిటైర్డ్ ఉద్యోగస్తులకు డిఆర్, పి ఆర్ సి,ఐ ఆర్ లు ఇస్తామని హామీ ఇచ్చిందని.. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని.. ఇంకనైనా ఎన్డీఏ ప్రభుత్వం స్పందించి రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఐ లక్ష్మీనారాయణ కోరారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని రోటరీ క్లబ్ లో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులకు శాలువాలతో ఘనంగా సత్కరించి.. మొమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2022 వ సంవత్సరంలో 11వ పిఆర్ సిని గత వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని,27 శాతం ఐ ఆర్ సి ప్రకటించిందని,అమలుకు వచ్చే సమయానికి ఫిట్మెంట్ 23 శాతం తగ్గించి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినప్పటికీ రిటైర్డ్ ఉద్యోగులస్తులకు రావాల్సిన డియర్,12వ పి ఆర్ సి,అధ్యక్ష నియమాలు,ఐ ఆర్ మంజూరు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎయిడెడ్ పాఠశాలలో రిటైర్డ్ అయిన ఉద్యోగుస్తులందరికీ మెడికల్ రీఎంబర్స్మెంట్ అనుమతించడం లేదన్నారు. ఇంకనైనా చీఫ్ సెక్రటరీ స్పందించి ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రీ ఎంబర్స్మెంట్ మంజూరు చేయాలని,అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఎన్ డి ఏ ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకయ్య, అసోసియేషన్ సభ్యులు,రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగస్తులు,తదితరులు పాల్గొన్నారు



# ఆధ్యాత్మికత సేవా దయ ప్రతిమనిషి అవసరం

### రెవరెండ్ ఫాదర్ పి బాల



**దెందులూరు జనవరి 6 నవభూమి** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి. దేవుని యందు భయభక్తులు కలిగి నీతి నిజాయితీలతో తోటి వారికి సహాయం చేస్తూ ఆధ్యాత్మికత సేవ.దయ గుణం కలిగి దేవునికి ఇష్టమైన వారిగా మనం జీవనం కొనసాగించాలని సోమవరపుపాడు సెయింట్ జాన్స్ డీఈడీ కళాశాల కరస్పాండెంట్ మరియు ఏలూరు ఆర్.సి.యం పీఠం వికార జనరల్. ఫాదర్ పి బాల అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పలువురు ఫాదర్ బాలను కలిసిన సందర్భంగా ఫాదర్ వారితోపాటు అందరి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో మంచి జరగాలని ఆ జీసస్ అందరికీ మంచి చేస్తారని తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేయడమే నిజమైన క్రైస్తవ్యం అని ఫాదర్ పి బాల అన్నారు

# 15 బాక్స్‌ల కర్ణాటక మద్యం స్వాధీనం...బైక్ సీజ్



**కోసిగి.జనవరి6(నవభూమి )** కోసిగి సిఐ మంజునాథ్ ఉత్తర్వులు మేరకు కోసిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కడదొడ్డి గ్రామంలోని ఆంజనేయ స్వామి వెనుక భాగం నుండి మద్యం తరలిస్తుండగా దాడులు నిర్వహించి పట్టుకొని , బైక్ సీజ్ చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్ మంగళవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు ఉదయం 10.30 గంటలకు కోసిగి మండలం కడదొడ్డి గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి వెనకాల కౌతాళం మండలం కరణి గ్రామానికి చెందిన ఆకుల నరసన్న అను వ్యక్తి తన మోటార్ సైకిల్ ఏ పి 21ఎస్ 7343 పై రెండు తెల్లటి సూపర్ సంచులలో 15 బాక్సుల కర్ణాటక (1440)మద్యం టెట్రా ప్యాకెట్లను తీసుకువస్తుండగా ఎస్ఐ గారు, సదరు వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకొని రిమాండ్ కు పంపడమైనది.

# కోసిగిలో తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్

**కోసిగి జనవరి6 (నవభూమి )**మండల కేంద్రమైన కోసిగిలో ఈ నెల 11 నుండి కేవల్ 11వ వారి ఆధ్వర్యంలో తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు సూర్య మెమోరియల్ సీజన్-3 యూత్ నాయకులు ఇస్మాయిల్,కృష్ణ,అభి, రమేష్ ,పవన్,జిలాన్ లు సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర గ్రౌండ్ లో నిర్వహించినట్లు తెలిపారు.ఎంట్రీ ఫీజు 700 రూ.బాల్ ఫీజు 100 రూ. ఉంటుందన్నారు.అనంతరం టోర్నమెంట్ లో విజేతులుగా నిలిచిన జట్లకు ట్రోఫీలు అందజేసినట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల వారు మీ టీం ఒక్క పేర్లను ఈనెల 8 తేదీ లోపు నమోదు చేసుకోవాలని కోరారు..మరిన్ని వివరాలకు ఆర్గనైజర్స్ సెల్:6300224204, 9381588818, 6301143731,నంబర్లకు సంప్రదించాలన్నారు..




## ఏపీజీబీ ప్రధాన కార్యాలయం

# కడపలోనే కొనసాగించాలి

◆ ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినత పత్రం అందజేసిన బ్యాంకు అధికారులు

**అనంతపురం బ్యూరో జనవరి 06 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాలుగు గ్రామీణ బ్యాంకులు కలిసి ఒకే గ్రామీణ బ్యాంకుగా ఏర్పడుతున్నందున, కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయన్ని కొనసాగించాలని ఆ బ్యాంకు ఉద్యోగ, అధికార సంఘాల ప్రతినిధులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ని ని కలసి విన్నవించడం జరిగింది.కడప ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్నటువంటి ఏపీ పీ జి బి మిగతా గ్రామీణ బ్యాంకులతో పోలిస్తే అతి పెద్దది కావడం, గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే సొంత భవనం కలిగి ఉండడం, దక్షిణ భారత దేశంలో ఏ గ్రామీణ బ్యాంకు కు లేనటువంటి కరెన్సీ చెస్ట్ సౌకర్యం కలిగి ఉండడంతో పాటు అత్యంత వెనుకబడిన ప్రాంతంలో ఉండడం వలన ప్రతిపాదిత గ్రామీణ బ్యాంకు కడప లోనే కొనసాగించడం అత్యంత ఆవశ్యకమని కోరడం జరిగింది.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యాలయాలు అమరావతిలో కేంద్రీకరించాలని భావిస్తున్న నేపథ్యంలో, నూతనంగా ఏర్పడబోతున్న, ఈ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కూడా, కడప నుండి అమరావతికి తరలిపోతుందన్న ఆందోళన, ఏపీ జి బి సిబ్బందితో పాటు, ఈ ప్రాంత ప్రజల్లో కూడా వుంది. అత్యంత కరువు ప్రాంతాల్లో పనిచేస్తున్నప్పటికీ, అత్యధిక లాభాలు, అత్యధిక నిలువలు , వ్యాపారంతో, ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాలకు రుణాలు ఇవ్వడంలో, కీలకపాత్ర పోషిస్తున్న గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం తరలిపోవడమనేది, ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం తప్పక చూపుతుంది. మిగతా ప్రాంతాలతో పోల్చి చూసుకుంటే, వెనుకబడిన రాయలసీమలో ఎటువంటి ముఖ్యమైనకార్యాలయములు కానీ సంస్థ యొక్క కార్యాలయాలు లేకపోవడం, మిగతా ప్రాంతంలో అనేక కార్యాలయాలు కలిగి ఉండడమనేఅంశాల్ని పరిగణలోకి తీసుకొని... నూతనంగా ఏర్పడబోయే గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని ఏపీజీబీ ఉద్యోగులతో పాటు ఇక్కడ ప్రజల ఆకాంక్షగా వున్నది. కాబట్టి, ఈ అంశం పట్ల దృష్టి సారించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళి, కడప నుండి ప్రధాన కార్యాలయం తరలి





వెళ్లకుండా చూడగలరని కోరారు.ఇందుకు ఎం ఎల్ ఏ స్పందిస్తూ, ఖచ్చితంగా తన వంతు కృషి చేయగలనని, ముఖ్యమంత్రితో మాట్లాడి కడపలోనే హెడ్ క్వార్టర్స్ కొనసాగేలా చూడగలనని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రవితేజ, ప్రకాష్ నాయుడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈ హన్మంత్ రెడ్డి, పి రంగ స్వామి, కె.నాగరాజు ,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో 'హలో మార్ట్'

◆ హలోమార్ట్‌లో సరసమైనధరకే నిత్యవసర సరుకులు

◆ హలో మార్ట్‌ను సందర్శించి.. ఆదరించాలి

◆ హలో మార్ట్ అధినేత సాయి దీపక్

◆ అట్టహాసంగా హలో మార్ట్ ప్రారంభం





**నెల్లూరు,జనవరి 6,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని వనం తోపు సెంటర్ నుంచి కొండయ్య పాలెంకు వెళ్లే రహదారిలో నూతన హలో మార్ట్ ను ప్రారంభించామని.. ఈ హలో మార్ట్ లో సరసమైన ధరలకే అన్ని నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉన్నాయని.. ప్రజలందరూ హలో మార్ట్ ను సందర్శించి ఆదరించాలని హలో మార్ట్ అధినేత సాయి దీపక్ కోరారు.హలో మార్ట్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఇంద్ర పాల్గొని.. హలో మార్ట్ అధినేతలు శ్రీనివాసులు రెడ్డి,సాయి దీప్,అభిషేక్,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా హలో మార్ట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా హలో మార్ట్ అధినేత సాయి దీపక్ మాట్లాడుతూ ఈ హలో మార్ట్ లో అన్ని నిత్యవసర సరుకులతో పాటు హిట్,కూల్ వాటర్ బాటిల్ లు,హాట్ బాక్సులు,టీ కప్పులు రకరకాల వస్తువులన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ మార్టులో కొనుగోలు చేసిన నిత్యవసర వస్తువులన్నీ కస్టమర్ల ఇంటికి ఉచిత హోమ్ డెలివరీ అందిస్తున్నామని, కస్టమర్లకు కావలసిన నిత్యవసర వస్తువులు అన్ని 8500850860 ఈ ఫోన్ నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపిస్తే.. కస్టమర్లకు హోమ్ డెలివరీ ఉచితంగా అందిస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరీ ఫామ్ సుబ్బారావు,హరి ప్రసాద్,రామిరెడ్డి, బంధుమిత్రులు,పాల్గొన్నారు.



## కులగణన జాబితా నుండి తొలగించాలి



**కోసిగి. జనవరి 6(నవభూమి)** కోసిగి మండలం ఐరన్ గల్లు గ్రామంలో నివసిస్తున్నటువంటి కురువ రామాంజనేయులు అనే ఈయన కురువ సామాజిక వర్గానికి చెందినవారు అయితే రామాంజనేయులు ఇతర 16మంది కుటుంబ సభ్యులు మాదాసి మా దారి ఎస్సీ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ను పొందుకున్నారు నిజానికి వీరు బీసీ బీ గాఉన్నారు. కాబట్టి వీరికి ఇచ్చినటువంటి కుల గణన జాబితా నుండి తొలగించవలసిందిగా కోసిగి తహశీల్దార్ కు మరియు పంచాయతీ కార్యదర్శి కి మెమోరండం ఇవ్వడం జరిగిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతకుంట సామెల్ తెలిపారు. ఇందులోమండల ప్రధాన కార్యదర్శి చిదానంద మరియు మండల కార్యదర్శి ఐరన్ గల్ హనుమంతు మండల సభ్యులు వందగల్లు ఇజ్రాయిల్ నరసయ్య ఐరన్ గల్ అధ్యక్షులు జీవన్ ఉపాధ్యక్షులు ప్రకాష్ ప్రచార కార్యదర్శి రవికుమార్ జేమ్స్ భాస్కర్ సెడ్రిక్ జాన్ సత్యప్ప మొదలగు ఎమ్మార్పీఎస్ సభ్యులుపాల్గొనడం జరిగింది

## బొర్రం పాలెంలో ఆర్సీఎం చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### బొర్రంపాలెంలో ఫాదర్ బాలకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**దెందులూరు జనవరి 6 నవభూమి** టీ నర్సాపురం మండలం బొర్రంపాలెం ఆర్.సి.యం చర్చి విచారణ పరిధిలో ఏలూరుపీఠం వికార జనరల్ రెవరెండ్ ఫాదర్ బాల. బొర్రంపాలెం ఆర్.సి.యం చర్చి విచారణ కర్త ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా కనులు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవరపు పాడు సెయింట్ జాన్స్ డీఈడీ కాలేజీ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ పి బాల కు గ్రామస్తులు . విద్యార్థులు ఉపాధ్యాయులు. భారీ గా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్.సి.యం చర్చిలో సంఘం కొరకు ప్రజల కొరకు విద్యార్థులు ఉపాధ్యాయుల కొరకు. ప్రత్యేక దివ్య పూజ బలి అర్పించారు. ఆర్ సి ఎం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల. ఫాదర్ ప్రసాదులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





### ప్రతిరోజూ లక్ష ఉపాధిహామీ పనిదినాలు

# లక్ష్యంగా పని చేయండి

- మంజూరైన ప్రతి సిమెంటు రోడ్డు వేగంగా పూర్తి కావాలి
- పిఎం సూర్యఘర్ యోజనపై అవగాహన కల్పించండి
- వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్






**నెల్లూరు,జనవరి 6,(నవభూమి):**:ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఉపాధిహామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ఉపాధిహామీ,ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్,పంచాయతీ రాజ్ సీసీ రోడ్ల గ్రౌండింగ్, ఎంఎస్ఎంఈ సర్వే, ఎస్టీలకు ఆధార్‌కార్డుల జారీ, పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదల్కైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిసి రోడ్లు, కెటిల్ షెడ్ల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలలో చేపట్టిన మంచినీటి వసతి సౌకర్యం, టాయిలెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మార్చిలోగా 10369 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, ఈ మేరకు హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. హౌసింగ్ లేఅవుట్లలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సిమెంటు, ఇసుకకు ఎటువంటి ఇబ్బంది లేదని, బిల్లులు కూడా సకాలంలో మంజూరవుతున్నాయని చెప్పారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సిసి రోడ్లను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని,అలాగే సిమెంటురోడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినా కూడా ఇంకా మొదలుపెట్టని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రోడ్డు నిర్మాణం కూడా మొదల్కె పనులు వేగంగా జరగాలని ఆదేశించారు. ఆధార్ కార్డులు లేక ఎటువంటి ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్న ఎస్‌టిల పట్ల మానవతాదృక్పథంతో వ్యవహరించాలని,వారికి ఆధార్ కార్డులు ఇప్పించడం మన కనీస బాధ్యతగా భావించాలని కలెక్టర్ అన్నారు. నాన్ అవైలబులిటీ,ఎల్ఆర్‌బిడి సర్టిఫికెట్లు ఇచ్చి బర్త్ సర్టిఫికెటు మంజూరు చేయాలన్నారు. బర్త్ సర్టిఫికెట్ ఆధారంగా వెంటనే ఎస్‌టిలకు ఆధార్‌కార్డులను ఇప్పించేందుకు ఆర్డీవోలు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజూ ఒక్కొక్క సెక్షన్ పరిధిలో 5 దరఖాస్తులు చేయించాలన్నారు. రిజిస్ట్రేషన్,వెండర్ సెలక్షన్,సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్,సబ్సిడీ మెదల్కైన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో హౌస్ హోల్డ్ సర్వే, ఎం ఎస్ ఎం ఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. హౌస్‌హోల్డ్‌లో మిస్సయిన సుమారు 40వేల మంది విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్ఎంలు సమీప సచివాలయ సిబ్బంది సహకారంతో మ్యాపింగ్ చేయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్,డిఆర్వో ఉదయభాస్కర్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి,జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, హౌసింగ్,డ్వామా,డిఆర్‌డిఎ పిడిలు వేణుగోపాల్ , గంగా భవాని,నాగరాజకుమారి,విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు విజయన్,వెంకట రమణ, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత,పరిశ్రమలశాఖ జిఎం మారుతీ ప్రసాద్,డీఈవో బాలాజీ రావు,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలో వేలకోట్ల ఇసుక దోపిడీ



**రావులపాలెం జనవరి 6(నవభూమి విలేఖరి):** కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పితామహులు రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి,కొత్తపేటలో చిర్ల జగ్గిరెడ్డి అని విమర్శించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుంటే అవినీతి పితామహుడు జగ్గిరెడ్డి ఇసుకలో అవినీతి జరిగిందనడం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నదులలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడించడమే కాకుండా అనుమతులకు విరుద్ధంగా నదులలో చెరువులను తలపించేలా ఇసుక తవ్వకాలు చేసి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు. ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వచ్చిందని అందులో లోటుపాట్లు ఉంటే విమర్శనాత్మకంగా స్పందిస్తే సరిచేసుకుంటామని అదుపుతప్పి మాట్లాడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం హయాంలో జొన్నాడలో అవినీతి ఇసుక కొండల్లా ఇసుక గుట్టలు ఉంటే చంద్రబాబు నాయుడు సెల్ఫీ తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న ర్యాంపుల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా కలుసుకుంటామని పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదని సత్యానందరావు చమత్కరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను ఆదాయ వనరుగా మార్చి కోట్లు కొల్లగొట్టారని,నేడు ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కూటమి పార్టీలు కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధికి, ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వెళ్తుంటే మా అన్నదమ్ములను చూసి పచ్చకామెర్ల వారికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే చందాన జగ్గిరెడ్డి అవినీతి కళ్లకు అవినీతిలా కనిపిస్తుందని సత్యానందరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్,కొత్తపేటలో జగ్గిరెడ్డి అవినీతి భరించలేక ప్రజలు రాష్ట్రంలో కూటమి పార్టీలకు,నియోజకవర్గంలో తనకు భారీ మెజారిటీ విజయాన్ని అందించారని సత్యానందరావు తెలిపారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు,ప్రచారాలు మాని చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని సత్యానందరావు జగ్గారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లెపాడులో పర్యటించిన ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి,రాఘవేంద్రరెడ్డి

## అఖండ స్వాగతం పలికిన టీడీపీ నాయకులు



**కోసిగి జనవరి6(నవభూమి)** కోసిగి మండలం పల్లెపాడు గ్రామానికి చెందిన మండల నాయకుడు స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి అప్తమిత్రుడు అయినా పల్లెపాడు రామిరెడ్డి పిలుపు మేరకు సోమవారం నాడు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరెడ్డి, మరియు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి లు పల్లెపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మరియు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి నాలుగు మండలాల ముఖ్య నాయకులు అలాగే కోసిగి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు మరియు శాలువాలతో సత్కరించారు. అనంతరం పల్లెపాడు రామిరెడ్డి ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండలం నాయకులు ముత్తిరెడ్డి ,జ్ఞానేశ్ తోవి రామకృష్ణ , నాడిగినేని అయ్యన్న , తాయన్న చింతలగేని నర్సిరెడ్డి ,కౌతళం మండల నాయకులు చూడి సతీష్ నాయుడు సురేష్ నాయుడు రామలింగ పెద్దకడుబుర్ మండల నాయకులు బసలదొడ్డి ఈరన్న హనుమంతు రెడ్డి విజయ్ మంత్రాలయం మండల నాయకులు మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య చావిడి వెంకటేష్ , మాలపల్లి లక్ష్మన్న మరియు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తాం

## అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

**బాపట్ల - నవభూమి:** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సోమవారం అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల పై 37 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





## పోటీలు సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతూ

# ప్రజల్లో చైతన్యాన్ని తెస్తాయి

**బాపట్ల - నవభూమి :** పోటీలు సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతూ ప్రజల్లో చైతన్యాన్ని తెస్తాయిని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. స్థానిక సమీకృత గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం వద్ద ఉన్న ఆంధ్రరత్న మార్గు రోడ్డుపై ఏర్పాటు చేసిన ముత్యాల ముగ్గుల పోటీ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో రాగా వారికి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగవల్లుల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావడం చాలా సంతోషదాయకమన్నారు. మహిళా మూర్తులు సృజనాత్మకతకు మారుపేరన్నారు. రంగ వల్లుల పోటీల్లో మీ సృజనాత్మకతను ప్రదర్శించి విజేతలు కావాలన్నారు. మహిళలు అమూల్యమైన సమయాన్ని వెచ్చించి చురుగ్గా పాల్గొనడంపై అభినందనలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న మహిళలంతా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలుగా నిలవాలన్నారు. పోటీల్లో పాల్గొన్న పురపాలక సంఘం పాఠశాల, బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినీలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఏబీఎన్, ఆంధ్రజ్యోతి వ్యవహరించాలన్నారు. సామాజిక బాధ్యతతో యాజమాన్యం వార్తలు ప్రచురించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రజలతో మమేకమై ఇటువంటి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలలోని జిల్లాలతో కలిపి సుమారుగా 81 కేంద్రాలలో నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.ఉమ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆంధ్రజ్యోతి జిల్లా బ్యూరో నవీన్, తదితరులు పాల్గొన్నారు.





## అనుమతులు లేకుండా భవన

# నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

- అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టండి
- నెల్లూరు నగర కమిషనర్ సూర్య తేజ

**నెల్లూరు,జనవరి 6,(నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టాలని, అతిక్రమించిన వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సూచించిన నిర్మాణ నిబంధనల మేరకు, అనుమతించిన వరకు మాత్రమే ఎలాంటి నిర్మాణాలైనా చేపట్టాలని సూచించారు. భవన నిర్మాణ అనుమతులను కేవలం 24 గంటల్లోనే మంజూరు చేస్తున్నామని, నిర్మాణం అవసరమైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలి అని కమిషనర్ సూచించారు. నిబంధనలను, నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, ఆయా నిర్మాణాలను కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు. నగరపాలక సంస్థ భవన నిర్మాణ అనుమతులతో పాటు ఫైర్, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాల అనుమతులతో పాటు ప్రధానంగా ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లేకుండా వ్యాపార వాణిజ్య వ్యవహారాలకై నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను వినియోగించకూడదని కమిషనర్



స్పష్టం చేశారు. అలాగే నగరపాలక సంస్థ పరిధిలోని పార్కులను శుభ్రంగా నగర ప్రజలకు ఆహ్లాదముగా ఉండునట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్ వారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్,సిటీ ప్లానర్ హిమబిందు,డాక్టర్ చైతన్య,ఇతర అన్ని విభాగాల అధికారులు,సూపరెంటెండెంట్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ నుడా డైరెక్టర్ షేక్ ఖాజావలికి మేయర్ పరామర్శ

**నెల్లూరు,జనవరి 6,(నవభూమి)::** మాజీ నుడా డైరెక్టర్ షేక్ ఖాజావలి సతీమణి,గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. నెల్లూరు బాలాజీ నగర్ లోని వారి నివాసంలో ఖాజావలిని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్ దంపతులు సోమవారం పరామర్శించారు.

